**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ గురువారం 14 మార్చి 2025 పేజీలు : 5 వెల : 2.00


## రాష్ట్ర ప్రజలకు సిఎం హెూలీ శుభాకాంక్షలు



రాష్ట్ర ప్రజలందరికీ సిఎం ఎ.రేవంత్ రెడ్డి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలు జరుపుకునే ఈ పండుగ సమైక్యతకు అద్దం పడుతుందని అభిప్రాయ పడ్డారు.అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ఈ హెూలీ పండుగ అందరి కుటుం బాల్లో ఆనందోత్సాహాలు నింపాలని ఆకాంక్షించారు.

## లిఫ్ట్ లో ఇరుక్కుని నాలుగేళ్ల బాలుడు మృతి




మెహిదీపట్నం ఆసిఫ్ నగర్ పరిధిలోని సంతోష్ నగర్ లో దారుణం జరిగింది. ఓ అపార్ట్ మెంట్ లోని లిఫ్ట్ లో ఇరుక్కుని నాలుగేళ్ల బాలుడు మృతి చెందాడు.సంతోష్ నగర్ లో ఆరు అంతస్తులున్న ఓ అపార్ట్ మెంట్ లో హాస్టల్ నిర్వహిస్తున్నారు. లిఫ్ట్ పక్కనే గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న చిన్నగదిలో శ్యామ్ బహదూర్ కుటుంబం ఉంటోంది. మార్చి 12 బుధవారం రాత్రి 10 గంటల సమయంలో సురేందర్ అనే బాలుడు ఆడుకుంటూ లిఫ్ట్ దగ్గరకు వెళ్లాడు. ఆ టైంలో తలుపుల మధ్యకు వెళ్లగా.. పైన ఎవరో లిఫ్ట్ నొక్కారు. తలుపులు మూసుకుపోకముందే లిఫ్ట్ పైకి దూసుకెళ్లింది. దీంతో లిఫ్ట్ లోనే ఆ పసిప్రాణం నలిగిపోయింది. కాసేపటికే సురేందర్ ఎక్కడా కనిపించకపోవడంతో తల్లిదండ్రులు వెతకడంతో లిఫ్ట్ మధ్యలో ఇరుక్కుని రక్తపుమడుగులో అపస్మారకస్థితిలో కనిపించాడు. తల్లిదండ్రులు రోదిస్తుండగానే.. అపార్ట్మెంట్ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వెంటనే వచ్చి లిఫ్ట్ లో ఇరుక్కున్న బాలుడిని హుటాహుటిన ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే సురేందర్ చనిపోయాడని వైద్యులు నిర్ధారించారు. ఒక్కగానొక్క కొడుకు మరణించాడంతో తల్లిదండ్రుల కన్నీటి పర్యంతం అయ్యారు.తెలంగాణలో ఈ మధ్య లిఫ్ట్ ప్రమాదాలు ఎక్కువవుతున్నాయి. ఇటీవల నాంపల్లిలోని ఓ అపార్ట్ మెంట్ లో ఆరేళ్ల బాలుడు చనిపోయాడు. సిరిసిల్లలో ఓ పోలీస్ కమాండెంట్ లిఫ్ట్ లో పడి చనిపోయాడు. హైదరాబాద్ లో చాలా అపార్ట్ మెంట్స్ లో సరైన నాణ్యత ప్రమాణాలు లేకుండానే లిఫ్ట్ లు నడుస్తుననాయి.

## తెలంగాణలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఏకగ్రీవం..



తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. 5 స్థానాలకు 5 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్నాయక్, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం ఎన్నికయ్యారు. వీరు కాకుండా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో రిటర్నింగ్ అధికారి వాటిని తిరస్కరించారు.

## ఫ్యూచర్ సిటీకి భూకేటాయింపులే కీలకం..




ఫ్యూచర్ సిటీ లో భాగంగా నిర్మించబోయే యూనివర్సిటీలు, ఏఐ సిటీ, ఎలక్ట్రానిక్స్ సహా వివిధ ఇండస్ట్రీలు, ఎంటర్?టైన్?మెంట్ జోన్, ఫర్నిచర్ పార్క్, హెల్త్ సిటీ, లైఫ్ సైన్సెస్ హబ్, స్పోర్ట్స్?హబ్, నివాస, వాణిజ్య ప్రాంతాలకు ఎఫ్?సీడీఏ భూ కేటాయింపులు చేయనుంది.ఇందుకోసం ప్రభుత్వం ఇప్పటికే14 వేల ఎకరాల భూమి కేటాయించింది. కాగా, ఇందులో గ్రీన్ ఫార్మా కంపెనీలను కొనసాగించాలని నిర్ణయించడంతో లైఫ్? సైన్సెస్ వంటి వాటికి కేటాయింపుల్లో మార్పుచేర్పులు ఉంటాయని భావిస్తున్నారు. దాదాపు 6– నుంచి 8 వేల ఎకరాలు నాన్ పొల్యూటెడ్ ఫార్మా కంపెనీలకు ఇవ్వడంతో పాటు ఆయా కంపెనీలకు సంబంధించిన వారికి నివాసాలు, స్కూల్స్, హాస్పిటల్, ఇతర ఇన్ఫ్రాస్ట్రక్చర్ కోసం మరో 4 నుంచి 5 ఎకరాలు ఫ్యూచర్ సిటీలో భాగంగా ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. ఏఐ సిటీకి 297 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించగా, దానికి మరో 250 ఎకరాలు అదనంగా ఇవ్వాలని భావిస్తున్నారు. యూనివర్సిటీల జోన్?కు 600 ఎకరాలకు పైగా కేటాయించాలని అనుకుంటున్నారు.ఎలక్ట్రానిక్స్, సాధారణ ఇండస్ట్రీలకు 6 వేల ఎకరాలు, ఎంటర్?టైన్?మెంట్ జోన్?కు 550 ఎకరాలు, ఫర్నిచర్ పార్క్?కు 450 ఎకరాలు, హెల్త్ సిటీకి 550 ఎకరాలు, లైఫ్ సైన్సెస్ హబ్?లో ఫార్మా కంపెనీలు మినహాయించి 3 వేల ఎకరాలు, నివాస, వాణిజ్య ప్రాంతాలకు 3,500 ఎకరాలు, నివాస ప్రాంతాలకు 2 వేల ఎకరాలు, స్పోర్ట్స్ హబ్?కు 850 ఎకరాలు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తుండగా, ఆయా కేటాయింపులను ఎఫ్ సీడీఏ పర్యవేక్షించనుంది.

## హైదరాబాద్‌లో ప్రతిమ హాస్పిటల్ సీజ్

### ఇక నుంచి ఆ ఏరియాలో వేరే ఆస్పత్రి చూసుకోవాల్సిందే




హైదరాబాద్ లో ప్రతిమా హాస్పటల్ ను సీజ్ చేశారు జీహెచ్ఎంసీ అధికారులు. దాదాపు అన్ని మెయిన్ ఏరియాల్లో బ్రాంచ్ లు ఏర్పాటు చేసి విస్తరించిన ప్రతిమ ఆస్పత్రి సీజ్ కావడం సంచలనం రేపుతోంది.తాజాగా కాచిగూడ ఏరియాలోని బ్రాంచ్ ను అధికారులు సీజ్ చేశారు.హాస్పిటల్ లోని కంప్యూటర్స్, ల్యాప్ టాప్స్, ఫర్నీచర్ మొదలైన అన్నింటిని సీజ్ చేశారు అధికారులు. హాస్పిటల్ లో ఉన్న స్టాఫ్ అందరినీ బయటకు పంపించి సీజ్ చేశారు. దీంతో సిబ్బంది ఆందోళనకు గురయ్యారు.హాస్పిటల్ సీజ్ చేయడానికి గల కారణం పన్నులు చెల్లించకపోవడం. 2022 అక్టోబర్ నుంచి 2025 మార్చ్ వరకు ప్రాపర్టీ టాక్స్ పే చేయనందున సీజ్ చేశారు. ఎన్ని సార్లు నోటీసులు ఇచ్చినా హాస్పిటల్ యాజమాన్యం టాక్స్ కట్టకపోవడంతో చివరికి సీజ్ చేశారు.హాస్పిటల్ లోని అడ్మిన్ రూమ్ తో పాటు కంప్యూటర్స్ , ల్యాప్ టాప్స్ , సోఫా, ఫర్నిచర్ ను సీజ్ చేసి పోస్టర్ అంటించారు అధికారులు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## తెలంగాణలో మండుతున్న ఎండలు

### పలు జిల్లాలకు ఆరంజ్ అలర్ట్



తెలంగాణలో ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఫిబ్రవరి లోనే 35 డిగ్రీలు నమోదైన ఉష్ణోగ్రతలు, మార్చి మొదటి వారంలో 38 డిగ్రీలకు పెరిగాయి.తాజాగా 40 పలు జిల్లాలో 40 డిగ్రీలు నమోదవుతున్నాయి. పర్తి వేసవి రాకుండానే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాబోయే రెండు నెలలు ఇంకా ఎండలు ఎంత ఉంటాయో అని టెన్షన్ పడుతున్నారు. మరోవైపు వాతావరణ శాఖ కూడా ప్రజలను అలర్ట్ చేసింది. భారత వాతావరణ శాఖ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకునే అవకాశం ఉందని, ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, నిర్మల్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల్ వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ప్రభావం ఉ ంటుందని హెచ్చరిస్తోంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయడం అంటే, వాతావరణం తీవ్రంగా ఉ ండవచ్చని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచన.

## వాణీనికేతన్ హై స్కూల్ లో ముందస్తు హోలీ వేడుకలు...



**ఇల్లంతకుంట మార్చి 13 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్ లో ముందస్తుగా హోలీ వేడుకలు జరిగాయి. పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ఒకరికొకరు రంగులు పులుముకొని అభినందనలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హోలీ అనేది భారతీయ సాంస్కృతి,సాంప్రదాయాలలో లోతుగా పాతుకపోయినా ఒక శక్తివంతమైన పండుగ అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రత్యేకగా హోలీ పండుగ జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరి జీవితాలు రంగుల మయమై ఆనందంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనిధి తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష...



**ఇల్లంతకుంట మార్చి 13 (మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పద్మశ్రీ ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వారి ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయ్యేంతవరకు ఉద్యోగ నోటిఫికేషన్ ఫలితాలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గురువారం రోజున ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట తహసీల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది,ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ లో నడి ఎండలో గొడుగులు పెట్టుకొని మాదిగ జాతి లక్ష్యమైన ఎస్సీ వర్గీకరణ కోసం శాంతియుతంగా దీక్ష చేస్తున్న మాదిగ విద్యార్థులను పోలీసుల ధ్వారా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వారి ప్రభుత్వం అరెస్ట్ లు చేయించడం అప్రజాస్వామికం చర్య నియంతృత్వ చర్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ విధానాలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరుతున్నాము. ఓయూలో దీక్ష శిబిరాన్ని పోలీస్ ల ధ్వారా తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ జాతి భవిష్యత్ పోరాటం లో రాజకీయ పార్టీలకు అతీతంగా మాదిగలు భాగస్వాములు కావాలని కోరారు ప్రజా సంఘాల నాయకులు తిరుపతి రెడ్డి,తెలంగాణ శ్రీనివాస్ వారు సంగీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గుండ్రేడ్డి రాజు మాదిగ,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు తడ్కపెల్లి భూమయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ మాదిగ,ఉపాధ్యక్షులు కాసుపాక రాములు మాదిగ,సీనియర్ నాయకులు రాగటి దేవదాసు మాదిగ,మంద లింగయ్య మాదిగ,కాసుపాక రాములు,కుంటాల రామచంద్రం,మచ్చ రాజలింగం,గజ్జల శ్రీనివాస్,మచ్చ హన్మంతు,దమ్మని మధు,సంపతి కుమార్,తడ్కపెల్లి నర్సింహులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న సేవలో తరించిన హిందీ సినీనటి విఠల్ భైరి



**వేములవాడ మార్చి 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని గురువారం ప్రముఖ హిందీ సినీ నటి అన్నపూర్ణ విటల్ భైరీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు నాగిరెడ్డి మండపంలో వేదొక్త ఆశీర్వచనం అందజేసి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు.

## జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్చం అందించిన నూతన ఎస్పీ మహేష్ గీతే, బాబా సాహెబ్



**వేములవాడ మార్చి 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)** జిల్లా నూతన ఎస్పీగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ బి గితే సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసారు. ఈ సందర్భంగా జిల్లాలో నెలకొన్నటువంటి శాంతి భద్రతలపై వారు సమీక్షించారు.

## ఉద్యోగ ఫలితాలను నిరసిస్తూ దీక్ష




**జహీరాబాద్, మార్చి 13 (మన వార్తా):** ఎస్సి వర్గీకరణ చేయకుండా, ఉద్యోగ ఫలితాలను ప్రకటించేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు దీక్ష చేపట్టారు. జహీరాబాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు చేస్తున్న దీక్షలో ఎమ్మార్పియస్, ఏంఎస్పి, ఎంఈఏఫ్ నాయకులు రాము, చందర్, జైరాజ్, అరుణ్, ఆనంద్, జైపాల్, దిలీప్, పవన్ కుమార్, రాకేష్, అజయ్ మాదిగలు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం సాధికారత శాఖ మంత్రిని కలసిన ఎస్ఎస్ డి నేతలు



**జహీరాబాద్,మార్చ్ 13:** జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం సమతా సైనిక దళ్ అధ్యక్షులు బేగరి శ్రీకాంత్, రాష్ట్ర మాల మహానాడు ప్రధాన కార్యదర్శి దుబ్బాక నవీన్, నాయకులు శేఖర్, మహర్ ఆకాశ్, చేతన్ కుమార్, ప్రవీణ్, శ్రావణ్ లతో కలిసి సామాజిక న్యాయం సాధికారత శాఖ సహాయ మంత్రి రాందాస్ అత్వాలే ని కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ 15 శాతం నుండి 18 శాతానికి పెంచాలని కోరుతూ, తెలంగాణలో జరుగుతున్న సమస్యలపై పలు విషయాలు చర్చించడం జరిగిందని పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఎస్సీ వర్గీకరణ వల్ల, మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఎస్సీ లకు 18 శాతం రిజర్వేషన్ చేస్తూ మాలలకు 8 శాతం, ఉప కులాలకు 3 శాతం, మాదిగలకు 7 శాతం చేయాలని వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి విచారణ చేపడుతామన్నారని అన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో ౯౦ శాతం ఆస్తి పన్ను రాయితీ కల్పించాలని వినతి



**జహీరాబాద్, మార్చి 13 (మన వార్తా):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలోని పౌరులకు కల్పించిన 90 శాతం ఆస్తి పన్ను ఫెనాల్టీ రాయితీ మాదిరిగానే, అన్ని పురపాలక సంఘాల పరిది ప్రజలకు కూడా అట్టి అవకాశాన్ని కలిపించాలని కోరుతూ జహీరాబాద్ బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఆర్డీవో కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైని) మనోజ్ ను, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి ఆర్డిఓ రాజు ను కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరిని సమానంగా చూడాలని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రజల సౌకర్యార్థం 90 శాతం రాయితీ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో అవకాశం కల్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బియర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్ గుప్త, పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు యండి యాకుబ్, ఎస్సీసెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బండి మోహన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, నాయకులు ప్రభు యాదవ్, ఆశం, రాకేష్, సాజిద్, అలీ, నరేష్ రెడ్డి , సికందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బతుకమ్మ, రుద్రమదేవి కవితాక్క పుట్టినరోజు ఘనంగా జరుపుకున్నారు



**శేరిలింగంపల్లి, మార్చ్ 13 (మన వార్త ప్రతినిధి)** తెలంగాణ అసెంబ్లీ మెంబర్ మరియు తెలంగాణ బతుకమ్మ, రుద్రమదేవి గా ప్రపంచానికి తెలంగాణ అమ్మాయిల గొప్పదనాన్ని చాటిన కల్వకుంట్ల కవితాక్క పుట్టినరోజు సందర్భంగా, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ ఎక్స్-వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా, కవితాక్క ఇంట్లో కేక్ కట్టింగ్ చేసి, ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు. కవితాక్క కి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

## శాంతి కమిటి సమావేశం ఏర్పాటు చేసిన డిఎస్పీ



**జహీరాబాద్, మార్చి 13 (మన వార్తా):** హోలీ, రంజాన్ మాసం సందర్భంగా జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో శాంతి కమిటి సమావేశం ఏర్పాటు చేశారు. శుక్రవారం జరుపుకునే హోలీ పండుగ, రంజాన్ మాసం లో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఉ ఒడడం కొరకు హిందు, ముస్లిం, క్రిస్టియన్ మత ప్రముఖులతో పాటు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంఘాల నాయకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సమాజంలో సర్వమత సమ్మేళనంతో శాంతి నెలకొల్పాలనే విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. పరమత సహనం పాటించే విదంగా ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ సీఐ శివలింగం, ఎస్ఐ కాశీనాథ్, కోహిర్ ఎస్ఐ సతీష్ లు సమాజ శాంతి కొరకు పలు సూచను చేశారు.

## ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలకు కృషి చేస్తా

**-డాక్టర్ ఉజ్వల్ రెడ్డి...**



**జహీరాబాద్, మార్చి 13 (మన వార్తా):** జహీరాబాద్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సౌకర్యాల ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ ఉజ్వల్ రెడ్డి అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ విభాగాన్ని ఉజ్వల్ రెడ్డి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రోగులకు మరిన్ని పడకలు అవసరమని డాక్టర్ శ్రీధర్ డాక్టర్ ఉజ్వల్ రెడ్డికి సూచించగా, తొందరలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో మాట్లాడి ఆసుపత్రిలో అవసరమైన సౌకర్యాల ఏర్పాటుకు కృషి చెస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, సిడిసి చైర్మన్ మహ్మద్ అబ్దుల్ ముబీన్, సీనియర్ నాయకులు శేఖర్, సుభాష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అరుణ్ కుమార్, కె జగదీశ్వర్ రెడ్డి, నరసింహ యాదవ్ తదితరలు పాల్గొన్నారు.

## కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో రెండవ రోజు కొనసాగిన ఎల్ ఈ డి బల్బుల తయారీ




**వేములవాడ మార్చి 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**వేములవాడ:కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో తెలంగాణ ఇన్నోవేటర్, వైజ్ఞానిక తపస్వి, సెన్సార్ మల్లేశం ఆధ్వర్యంలో మార్చ్ 12, 13 రెండు రోజులు ఎల్ఈడి బల్బులను తయారీ చేయడం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ దరక్షన్ వస్పియా తెలిపారు మన గ్రామంలో మన జిల్లాలో, మన రాష్ట్రంలో, మనదేశంలో ప్రొడక్ట్ తయారవుతే యువతకు ఉపాధి కల్పన జరుగుతుందని ఉద్దేశంతో మేకిన్ ఇండియా, వోకల్ ఫర్ లోకల్ ప్రోడక్ట్ కు ప్రాధన్యత ఇవ్వాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు విద్యార్థులకు ప్రోడక్ట్ మేకింగ్ నేర్పిస్తే నిరుద్యోగ సమస్యతో బాధపడకుండా ఉపాధి కల్పించే స్థాయిలో ఎదుగుతారని ఉద్దేశంతో ఎలక్ట్రానిక్ ప్రోడక్ట్ మేకింగ్ వర్క్ షాప్ ను నిర్వహించడం జరిగిందిఈ వర్క్ షాప్ లో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారువిద్యార్థులు దాదాపు 460 ఎల్ఈడి బల్బులను తయారు చేసుకొని ఇంటికి తీసుకువెళ్లడం జరిగింది ఈ సదస్సులో విద్యార్థులకు ఎల్ఈడి బల్బులో ఉపయోగించిన కాంపొనెంట్స్, పవర్ సేవింగ్ అంశాలపై అవగాహన కల్పించిన సెన్సార్ మల్లేష్ ని ప్రిన్సిపాల్ స్టూడెంట్స్, టీచర్స్ సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఇంకా ముందు ముందు ఇలాంటివి నిత్య జీవితములో ఉపయోగపడే ప్రొడక్ట్స్ వర్క్ షాప్ లను నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ దరక్షన్ వస్పియా తెలియజేశారు.

## జిల్లా ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు....



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

హోళీ పండుగను పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు జిల్లా ప్రజలకు హోళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హోళీ సంబరాలను జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోళీ నిర్వహించుకోవాలని జిల్లా ప్రజలకు ముఖ్యంగా యువతకు హితవు పలికారు.

## సిపిఐ ఎమ్మెల్సీగా నెల్లికంటి సత్యం...



**-శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కార్యవర్గ సభ్యులు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

శాసనమండలి ఎన్నికలో సిపిఐ పార్టీ నుండి ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంకి శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు. గురు వారం రోజున హైదరాబాద్ లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు , మునుగోడు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకట్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శులు యానాలా దామోదర్ రెడ్డి , బోలగాని సత్యనారాయణ మాట్లాడుతూ 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల పొత్తుల్లో భాగంగా సిపిఐ పార్టీకి 2 ఎమ్మెల్సీ సీట్లు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని , అందులో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ తమ హామీని నిలబెట్టుకోవడంతో వారు హర్షం వ్యక్తం చేసి కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ , సిపిఐ పార్టీలు సమన్వయంతో కలిసి పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఊజ్జిని రత్నాకర్ రావు , ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్ , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్ , చేడే చంద్రయ్య , బచ్చనగోని గాలయ్య , ఉప్పల ముత్యాలు , బోడ సుదర్శన్ , కుసుమని హరిచంద్ర , ఎండీ ఇమ్రాన్ , చౌటుప్పల్ నారాయణపురం మండలాల కార్యదర్శిలు పల్లె శేఖర్ రెడ్డి , దుబ్బాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గ ప్రజలకు హోళీ శుభాకాంక్షలు



**ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ ముందుగా హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోళీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ఇది రంగుల పండుగ మాత్రమే కాకుండా అనేక పురాణ కథలలో ముడిపడి ఉంది. శివుడి కామ దహనం , హోళీకా దహనం , రాధాకృష్ణుల రంగుల ఆటలు ఈ పండుగకు ప్రాముఖ్యతను పెంచాయి. హోళీ సామాజిక ఐక్యత ఆనందం సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుంది. అందుకే ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఈ హోళీ సంబరాలను ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు తావు లేకుండా మీ జీవితం రంగుల మాయం అయ్యే విధంగా జరుపుకోవాలని ఆలేరు నియోజకవర్గ ప్రజలకు సూచించారు.

## భువనగిరి నియోజకవర్గ ప్రజలకు హోళీ శుభాకాంక్షలు



**భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి..**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ ప్రజలందరికీ ముందుగా హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోళీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ఇది రంగుల పండుగ మాత్రమే కాకుండా అనేక పురాణ కథలలో ముడిపడి ఉంది. శివుడి కామ దహనం , హోళీకా దహనం , రాధాకృష్ణుల రంగుల ఆటలు ఈ పండుగకు ప్రాముఖ్యతను పెంచాయి. హోళీ సామాజిక ఐక్యత ఆనందం సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుంది. అందుకే ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఈ హోళీ సంబరాలను ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు తావు లేకుండా మీ జీవితం రంగుల మాయం అయ్యే విధంగా జరుపుకోవాలన్నారు. ప్రతి పండుగకు ఒక ప్రత్యేకత ఉంటుంది. కొన్ని వ్యవసాయ పనులకు సంబంధిస్తే మరికొన్ని ఋతువుల మార్పును సూచిస్తాయి. ప్రకృతిని కొలిచే పండుగలుంటే , కుటుంబ బంధాలను చాటే పండుగలు కూడా ఉంటాయి. హోళీ మాత్రం వీటన్నింటికంటే భిన్నం. ఇది పూర్తిగా సామాజికమైన పండుగ ఇందులో ప్రత్యేకమైన పూజల కంటే రంగులు చల్లుకుంటూ ఆనందాన్ని పంచుకోవడం ఈ హోళీ పండుగ ప్రాముఖ్యత అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.

## గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు....



**-రాష్ట్ర ఉపాధి కల్పన శిక్షణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్..**
**-జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన , శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం రోజు ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ , ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం , స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు , రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు , ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే , సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు. తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లుఅవుతుందన్నారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే పంపాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ సూచించారు. జూమ్ మీటింగ్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు , ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపల్ హరి కృష్ణా , సి పి ఓ శామ్యూల్ , జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హోళీ పండుగ వేళ జాగ్రత్త....



**-హోళీ పండుగను సురక్షితమైన వాతావరణంలో జరుపుకోవాలని..**
**-ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలి..**
**-భువనగిరి డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంష్ యాదవ్..**
**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

హోళీ పండుగను సురక్షితమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా చూసుకోవాలని భువనగిరి జోన్ డిసిపి అంక్షాష్ యాదవ్ జిల్లా ప్రజలకు ముఖ్యంగా యువతకు సూచించారు. హోళీ పండుగ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలో జరగకుండా పోలీస్ శాఖ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా పండుగ జరుపుకోవాలని , యువకులు అత్యుత్సాహంతో రాష్ డ్రైవింగ్ చేసే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడికక్కడ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు , పెట్రోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. సెలబ్రేషన్స్ తర్వాత స్నానాల కోసం అధిక నీటి ప్రవాహం ఉన్న చెరువులు కుంటలు వద్దకు వెళ్ళవద్దని సూచించారు. పండుగ వేళ ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం , గొడవలు పడడం , మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిసిపి హెచ్చరించారు.

## గోపాల మిత్రుల ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**గజ్వేల్ మార్చు 13(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా సిద్దిపేట మండలానికి చెందిన గోపాల మిత్ర మార్గడి వెంకట్ రెడ్డి ఇటీవల మృతి చెందగా ఉమ్మడి మెదక్ జిల్లా గోపాలమిత్ర సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గోపాల మిత్ర అధ్యక్షులు సింగం రాజు యాదవ్, రాష్ట్ర సలహాదారు శ్రీరాములు, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, కోశాధికారి గౌరీ శంకర్ ,మెదక్ జిల్లా అధ్యక్షులు అశోక్, మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు రామస్వామి, సూపర్వైజర్ అబ్దుల్ సత్తార్, గోపాలు, చంద్రశేఖర్, ఆంజనేయులు, శ్రీనివాస్, కృష్ణ, దేవరాజ్, తిరుపతి రెడ్డి,నర్సింలు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి రంగులతో హోళీ సంబరాలు



**గంభీరావుపేట మార్చి 13 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు హోళీ పండుగను పురస్కరించుకొని బోటనీ,జువాలజీ, కెమిస్ట్రీ విభాగాల ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్.డాక్టర్. వి.విజయలక్ష్మి అధ్యక్షతన, హోళీ పండగను ప్రకృతి సిద్ధమైన రంగులను విద్యార్థినీ విద్యార్థులు తయారు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ ప్రకృతిలో లభించేటి కూరగాయలు, దుంపలు, వివిధ రకాల పువ్వులు,ఆకులతో బియ్యపు పిండిని మిళితం చేసి వివిధ రకాల రంగులను తయారు చేయడం చాలా సంతోషకరమని, ఈ రంగులను హోళీ సందర్భంగా వాడినట్లయితే శరీరానికి ఎటువంటి అపాయం లేకుండా ఉండటమే గాక శరీరానికి, చర్మ సౌందర్యం పెంచుటలో ఎంతో ఉపయోగకరమైనవిగా ఉంటాయని తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.ప్రభాకర్, డబ్ల్యూ సి కోఆర్డినేటర్ వి. వాణి, జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్. కె.వి బిక్షమయ్య, వృక్ష శాస్త్ర అధ్యాపకులు సుచరణ్, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. జె. శ్రావణ్ కుమార్,డాక్టర్ ఆదివిష్ణు, లక్ష్మీ,మాలి, లావణ్య, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్తూ ప్యాడ్ లు,పెన్నులు అందజేసిన బిఆర్ఎస్ నేతలు



**గంభీరావుపేట మార్చి 13 మన వార్త ప్రతినిధి**

దమ్మన్నపేట లో మోడల్ స్కూలు హై స్కూల్ లో పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్పదవతరగతి విద్యార్థులకుప్యాడ్స్, పెన్నులను పంపించగా వాటిని విద్యార్థులకు అందజేసిన బి ఆర్ ఎస్ నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము అధికారంలో ఉన్నా లేకున్నా విద్యార్థులకు యధావిధిగా మా నాయకుడు ప్యాడ్స్, పెన్నులను అందజేయడం జరిగిందన్నారు.విద్యార్థులు బాగా చదువుకుని ప్రతి ఒక్కరూ మంచి ర్యాంకులు తెచ్చుకోవాలని అన్నారు.కార్యక్రమంలోగ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోలునూరి వేణుగోపాల్మాజీ మార్కెటింగ్ చైర్ మెన్ కొత్తింటి హనుమంత రెడ్డి మాజీ సర్పంచ్ బాల్య నాయక్ రాజిరెడ్డి మోహన్ రెడ్డి వెంకన్న విపి రాజిరెడ్డి వంగ నారాయణవిద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామికి తిరుప్పావడ సేవ



**శోభాయమానంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ..**

**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు తెలిపారు. గురువారం సందర్భంగా సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్న కూటోత్సవాన్నే తిరుప్పావడ సేవ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ సేవ జరుగుతుంది. స్వర్ణగిరీశునికి సుమారు 450 కిలోల అన్న ప్రసాదం అనగా లడ్డు , వడ , తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో స్వామివారికి అర్చించి కర్పూర మంగళ హారతులను సమర్పిస్తారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2600 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని ఆర్చించి కర్పూర మంగళహారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానందకరంగా దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది



**మార్చి 13 మన వార్త ప్రతినిధి**

**ఉప్పల, గంప చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ, 5000/-వేల ఆర్థిక సాయం అందజేత**

కడ్తాల మండలంలోని వాసుదేవపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల చెన్నారంతాండా చెంచు కాలనీకి చెందిన చెంచు పుల్లయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు, కడ్తాల సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లచ్చిరాం నాయక్ తో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం అతని కుమారులు శివ, రాజు, బన్నీలకు మనోధైర్యాన్ని కల్పించి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా తరపున రూ. 3000/ - గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 2000/- చొప్పున రూ, 5000/- వేల ను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కడ్తాల మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఎల్లవేళలా బిఆర్ఎస్ పార్టీ, ఉప్పల వెంకటేష్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సుమన్, మాజీ ఉప సర్పంచ్ ధముడు నాయక్, డాక్యా నాయక్, రాజేందర్ నాయక్, కృష్ణ, జగ్రామ్, గోరియ నాయక్, హరికిషన్, చత్రు నాయక్, జంగయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలన ఎక్కడికి వేసిన గొంగళి అక్కడే ఉంది అనేవిధంగాఉంది



**మార్చ్ 13 మన వార్త ప్రతినిధి**

**వెల్దండ బిఆర్ఎస్ నాయకులు**

బీఆర్ఎస్ లోనే అభివృద్ధి సంక్షేమం మాజీ సర్పంచ్ దార్ల కుమార్వెల్దండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుల సమావేశం తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యావని బైరాపూర్ మాజీ సర్పంచ్ దార్ల కుమార్ పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రంలోని స్థానిక విలేకరులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 15 నెలలు గడుస్తున్న రాష్ట్రంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నాడని అన్నారు. అంతా బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయాంలో బైరాపూర్ వాగు ఉధృతంగా పొంగి లో లెవెల్ వంతెన కొట్టుకపోవడంతో అప్పటి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధికారులతో మాట్లాడి తొమ్మిది కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తే వంతెన, బీటి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి టెండర్లు పిలవడం జరిగిందని, ఆ టెండర్లు శ్రీ అరవింద్ రెడ్డి కంది అనే కాంట్రాక్టర్ టెండర్ నుదక్కించుకోకున్నాడని,అప్పుడు వర్షాలు ఎక్కువ పడడంతో వరద నీరు ఉధృతంగా వచ్చాయి దీంతో పనులలో కొద్దిగా జాప్యం జరిగిందని, నేటికీ నెలలు గడుస్తున్న వంతెన పనులు ముందుకు సాగడంలేదనివిమర్శించారు.అదేవిధంగా రాష్ట్రంలో ప్రజా పాలనలో అనేక అన్ని వర్గాల ప్రజలకుతీవ్రఅన్యాయంజరుగుతుందని చెప్పారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ గుద్దటి ప్రభాకర్ మాజీ ఎంపీటీసీ లింగం ముదిరాజ్, జంగిలి ఆనంద్,మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘ భవనంలో మొల్ల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం



**గంభీరావుపేట మార్చి 13 మన వార్త ప్రతినిధి**

జరిగింది. మార్చి 13వ తేదీన 1440 వ సంవత్సరంలో కడప జిల్లాలోని గోపవరం గ్రామంలో కుమ్మర కులంలో జన్మించిన. మొల్ల మొట్టమొదటిసారిగా సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగులోనికి అనువదించిన మొట్టమొదటి కవయిత్రి మొల్ల. సామాన్య ప్రజానీకం రామాయణాన్ని అర్థం చేసుకునే విధంగా సరళమైన భాషలో అనువదించారు. అలాగే 16వ శతాబ్దపు మొదటి కవయిత్రిగా పేరెన్నిక గన్నది. అలాంటి గొప్ప వ్యక్తి వేడుకలను నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఇట్టి కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు మరియు కుల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# భారతీయ జనతా పార్టీ ఆత్మీయ సమ్మేళనం



**గంభీరావుపేట మార్చి 13 మన వార్త ప్రతినిధి**

ఈనెల 16వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మన ప్రియతమ నాయకులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ విచ్చేస్తున్న సందర్భంగా గంభీరావుపేట మండలం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లాలని ఉద్దేశంతోనే ఈరోజు గంభీరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండల భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవడం జరిగినది ఈ సమావేశంలో ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద ఎత్తున గ్రామ గ్రామాన కార్యకర్తలము పెద్ద ఎత్తున తరలి వెళ్దామని ఈ యొక్క ఆత్మీయ సమ్మేళనంతో స్థానిక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ప్రతి గ్రామంలో జెండా ఎగరవేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్దామని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు గంట అశోక్ జిల్లా అధికార ప్రతినిధి ప్రసాద్ రెడ్డి మాజీ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంతి యాదవ్ ఎంపీటీసీ రాజేందర్ రెడ్డి నాయకులు పత్తి స్వామి రాజు దేవేందర్ గౌడ్ కోడి రమేష్ విగ్నేష్ గౌడ్ సత్యనారాయణ రవీందర్ శ్రీశైలం యాదవ్ నర్సింలు%జ% గణేష్ రెడ్డి నవీన్ మల్లేష్ యాదవ్ స్వామి దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ గౌడ్ పుల్యానాయక్ అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు



**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**

**ములుగు మార్చి 13 మనవార్త**

హోలీ పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా ప్రజలకు హోలీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోలీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హోలీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోలీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

## హోలీ పండుగను ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో సురక్షితంగా జరుపుకోవాలి




**-రోడ్లపై గుమి గుడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, పరిచయంలేని వ్యక్తులపై బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవు...**

**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్...**

**రాజన్న సిరిసిల్ల మార్చి 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

హోలీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో , సురక్షితంగా జరుపుకోవాలని రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం,పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం,బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ. హోలీ వేడుకల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని.యువకులు అత్యుత్సాహం ప్రదర్శింస్తూ ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేసిన , చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. హోలీ వేడుకలు ముగిసిన తరువాత స్నానాల కోసం అదిక నీటి ప్రవాహం,లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు అని సూచించారు.పండుగ వేళ ఇతరులపై బలవంతంగా రంగులు వేసిన,గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా,ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని,తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి విజ్ఞప్తి చేసినారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న జిల్లా ఎస్పి మహేష్ బి గితే ఐపీఎస్



**వేములవాడ మార్చి 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

జిల్లా ఎస్పీ కి స్వస్తితో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు వేద పండితులు.ప్రత్యేక పూజలు అనంతరం స్వామి వారి కళ్యాణ మండపంలో అర్చుకులు వేదోక్త ఆశీర్వాదం చేసి లడ్డు ప్రసాదం అందజేశారు.ఎస్పి వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్,ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంత చారి ఉన్నారు.

# మొక్కజొన్న పంటలు పరిశీలన



**వాజేడు మార్చి 13 మనవార్త**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం బుధవారం ములుగు జిల్లాలో పర్యటించినటువంటి తెలంగాణ విత్తన ధ్రువీకరణ సంస్థ యొక్క సిబ్బంది జెడిఎ సీడ్స్ జి లక్ష్మణ్,డిడి హెడ్ క్వార్టర్స్ కే శంకరయ్య,ఏడిఎస్సి బి సంతోష్, ఏడిఎస్సి పి వేమా,ఎస్ సి ఓ అపర్ణ, ఎస్ సి ఓ టి వేణుమాధవ్ గురువారం రోజున కూడా కన్నాయిగూడెం,వాజేడు మండలాల్లో వాజేడు మండలనికి కొంగల గ్రామానికి చెందిన లేగల పెద్దబాబు, వేల్పూరి చిన్నారి, భువనపల్లి గ్రామం బోడ చంద్రశేఖర్, గుడిసేల జనార్ధన్, గగ్గురి రమణయ్య, అర్లగూడెం గ్రామానికి చెందిన అట్టం కృష్ణమూర్తి, మడప జనార్ధన్, కన్నాయిగూడెం మండలం కాంతన పల్లి గ్రామనికి చెందిన కాంపెల్లి సురేష్, కాంపెల్లి ప్రమోద్, పూసల నారాయణ అను మొక్కజొన్న విత్తన ఉత్పత్తికి సంబంధించి నష్టపోయినటువంటి రైతుల పంట పొలాలను పరిశీలించడం జరిగింది.

## ఘనంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ జన్మదిన వేడుకలు




**ఇల్లంతకుంట మార్చి 13 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండల సబ్ ఇన్స్పెక్టర్ కదిరే శ్రీకాంత్ గౌడ్ జన్మదిన వేడుకలు పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం రోజున ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తో కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సన్మానించడం జరిగింది. అలాగే స్టేషన్లో స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బత్తిని స్వామి,తిప్పారావ్ శ్రవణ్,గుంటి మహేష్,వజ్జపల్లి శ్రీకాంత్,చిమ్మనగొట్టు శ్రీనివాస్,పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



**–డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ...**

**జమ్మికుంట, మర్చి13(మనవార్త )**
జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జగ్గయ్య పల్లి గ్రామంలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళ శిబిరానికి వచ్చిన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మంగళవారం,గురువారం ఆరోగ్య మహిళా శిబిరం నిర్వహిస్తారని వైద్యురాలు సూచన మేరకు వైద్య పరీక్షలు చేసుకోవాలని సుమారు 56 రకాల వైద్య పరీక్షలు చేస్తారని ప్రతి మహిళ కనీసం మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేసుకోవాలని కుటుంబం గురించి ఆలోచించే మహిళలు ముందుగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఒకవేళ అనారోగ్యం బారిన పడితే ప్రైవేట్ ఆస్పత్రులకు చుట్టూ తిరగకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత,వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ముఖ్యంగా వడదెబ్బ మీద, డ్రై డే మీద, టిబి నిక్షయ్ శివిర్ 100 రోజుల ప్రణాళికలో భాగంగా టిబి మీద అవగాహన కల్పించారు. ప్రతి మహిళ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,ఏ మోహన్ రెడ్డి సూపర్వైజర్స్ కుసుమ కుమారి ఆరోగ్యశాఖ సిబ్బంది శ్యామల,రామకృష్ణ మరియు ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో క్షుద్ర పూజల కలకలం...



**జమ్మికుంట, మర్చి13(మనవార్త )**
జమ్మికుంట పట్టణంలో సోమవారం రాత్రి ఓ కిరాణా షాప్ ముందు గుర్తు తెలియని వ్యక్తులు కోడిని బలి ఇచ్చి, అక్కడే కోడిగుడ్డు, కుంకుమ లాంటి వస్తువులను ఉంచడం సంచలనంగా మారింది. మానవుడు చంద్రుడిపై అడుగు పెట్టిన, అంతరిక్షంలో రాకెట్లు ప్రయోగించిన, కృత్రిమ మేధస్సు వాడుతూ కొత్త ప్రపంచాన్ని అన్వేషిస్తున్న ఈ ఆధునిక యుగంలో కూడా ఇలాంటి మూఢనమ్మకాల నుంచి పూర్తిగా బయటపడలేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి మూఢనమ్మకాలపై ప్రజల్లో అవగాహన పెంచడానికి ప్రభుత్వం, విద్యాసంస్థలు, సామాజిక సంస్థలు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ కొంతమంది మారకపోవడం గమనార్హం. ఇలాంటి క్షుద్ర పూజలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులను గురిచేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## పాల్వంచ మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించినరాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 13 ( మన వార్తా ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో పలు ప్రాంతాల్లో గురువారం రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎసమాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాలశ్రీనివాసరావు. విస్తృతంగా. పర్యటించి,పలుకుటుంబాలను పరామర్శించారు. పాల్వంచ మండలం పరిధిలోని దంతెలబోర ఎస్సీ కాలనీలో. కాంగ్రెస్ నాయకులతో మాట్లాడి, ఆ ప్రాంత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి కాంగ్రెస్ నాయకులు కోలేటి రాంబాబు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆయనను, కుటుంబ సభ్యులనుపరామర్శించారు. బంద్రుగొండలో. ఇటీవల ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తో మరణించిన నిమ్మల ప్రసాద. దశదిన కర్మల సందర్భంగా .కొత్వాల పాల్గొని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో .పాల్వంచ మాజీ జెడ్ పి టీ సిసభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్ బర్ల వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, వై వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పిలకా రమేష్, పైడిపల్లి మహేష్, పులి సత్యనారాయణ, కోలేటి రాంబాబు, బర్ల వెంకటేశ్వర్లు, కోలేటి ఆదిలక్ష్మి, వంగుర వెంకటేశ్వర్లు, బొంగిర శ్రీనివాస్, ప్రియాంక, తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం పట్టణ ట్రాపిక్ యస్.ఐ.కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## డా. జీ. యస్. ఆర్. చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 13 ( మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం:– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర పట్టణ ట్రాపిక్ యస్.ఐ.గా విధులు నిర్వహిస్తూ,అభివృద్ధి చెందుతున్న ద్వితీయ శ్రేణి పట్టణం కొత్తగూడెంలో ఎలాంటి ట్రాపిక్ సమస్యలు లేకుండా,ప్రజలందరూ ట్రాఫిక్ సిగ్నల్ ను పాటించే విధంగా మరియు ప్రతి ద్విచక్ర వాహన దారుడు ఎలిమెంట్ వాడే విధంగా,ట్రాఫిక్ రూల్స్ పాటించే విధంగా అవగాహన కల్పిస్తూ ప్రజల మన్ననలు,అధికారులమన్ననలు పొడుతున్న యస్.ఐ.నరేష్ గారికిట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కలిసి పూల బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డా.జీ.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు.జోగారావు.

## గాంధీభవన్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు




**యాదాద్రి భువనగిరి జిల్లా మార్చి / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి**
హైదరాబాద్ గాంధీభవన్లో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో గురువారం రోజు సర్వసభ్య సమావేశం రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వంలో అన్ని జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గం సమావేశం మొదటగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అడిషనల్ చీఫ్ ఆర్గనైజర్ ఎండి ఆయుఖాన్ సంతాప సభ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిసిసి అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి గానంగా నివాళులర్పించి..నిమిషం పాటు మౌనం పాటించారు. నామ్ సేవాదళ్ గత 30 సంవత్సరాల నుంచి గాంధీభవన్లో సేవాదళ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఎంతోమంది కార్యకర్తలు తయారు చేసిన వ్యక్తి ఆయుబ్ ఖాన్..ఏ సమస్య ఉన్న గాంధీభవన్లో మాతో చర్చించేవారు వారి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ , జిల్లా ఇంచార్జ్ ఏం దాస్ మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే నాయకులకు రాబోయే రోజుల్లో నామినేట్ పోస్టులు వచ్చేలా ప్రయత్నం చేస్తానన్నారు. రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ అన్ని జిల్లాలలో ప్రతినెల లాస్ట్ ఆదివారం జెండా ఆవిష్కరణ మరియు డిసిసి ప్రెసిడెంట్ సహకారంతో స్థానిక ఎమ్మెల్యే , ఎంపీ , ఎమ్మెల్సీ ల సహకారంతో గ్రామ పట్టణాలలో స్వాతంత్ర్యం ఎట్లా వచ్చింది గాంధీ గురించి..పోరాటం చేసిన వ్యక్తుల గురించి వార్డు వార్డుగా విద్యార్థులు యువకులు మమేకమై పార్టీ గురించి విస్తరింపచేయాలిని అలాగే పార్టీని బలోపేతం చేయాలని , పట్టణాల్లో గాని మండలాల గాని గ్రామాలలో గాని వీధుల్లో గాని జెండా ఆవిష్కరణ వేసి పార్టీ కోసం రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల్లో ఎన్నికలు రాబోతున్నాయి. కాంగ్రెస్ పార్టీ 14 నెలల్లో ప్రజలకు ప్రవేశపెట్టిన పథకాలు మొదట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ లోపు ఉచిత కరెంటు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం , గ్యాస్ సబ్సిడీ , రైతులకు రుణమాఫీ , రైతుబంధు వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని , రాబోయే రోజుల్లో మరెన్నో పథకాలు ప్రజలకు అందుబాటులో రాబోతున్నాయని , గత పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ పార్టీ ఉద్యోగాలు ఇవ్వలేదు.. అధికారం రాంగనే 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ. ఇందిరమ్మ ఇళ్లు లోన్ ఐదు లక్షలు , రేషన్ కార్డులు , మరెన్నో పథకాల ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రజలలోకి తీసుకెళ్లి స్థానిక సంస్థలు ఎన్నికలు గెలుపు కొరకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామాల రవీందర్ , సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మాణిక్యరావు , నల్గొండ జిల్లా అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి , మహిళా అధ్యక్షురాలు శకుంతల రెడ్డి , మహిళ నాయకురాలు ప్రమీల , జనరల్ సెక్రటరీ ఎండి వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాలపై తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత..




**–నవ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్...**

**జమ్మికుంట, మర్చి13(మనవార్త )**
జమ్మికుంట పట్టణ కేంద్రంలోని తాసిల్దార్ కి వినతిపత్రం అందజేసిన నవ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్. ఈ సందర్భంగా అమ్మ వెంకట యాదవ్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ కేంద్రంలోని 647 సర్వే నెంబర్లో గల రెండు ఎకరాల స్థలాన్ని సుమారు 50 సంవత్సరాల క్రితం కృష్ణంరాజు సర్పంచ్ గా ఉన్నప్పుడు సర్పంచ్ మరియు తన పాలకవర్గం అప్పటి శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ వ్యవస్థాపకులు అయినటువంటి కాంతారావు కి లీస్ మీద స్థలం ఇవ్వడం జరిగింది. శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూలు వ్యవస్థాపక అధ్యక్షులు కాంతారావు మరణించగా ఆ స్కూల్ మూసి వేయడం జరిగింది. అప్పటికి నిరుపయోగంగా మారినటువంటి ఆ స్థలాన్ని తిరిగి ప్రభుత్వానికి అప్పగించకుండా గత ప్రభుత్వంలోని కొంతమంది అధికారులు,అధికార యంత్రాంగం ఆ స్థలాన్ని కబ్జా చేసి ఆ భూమిని ప్లాట్లు చేసి అమాయకులైనటువంటి ప్రజలకు అమ్మడం జరిగిందని అన్నారు. వాళ్లు నిర్మాణం చేపట్టే క్రమంలో విద్యార్థి సంఘాలుగా మున్సిపాలిటీకి కంప్లైంట్ చేసినప్పుడు ఇంటి నిర్మాణం పర్మిషన్ ఇవ్వకుండా అడ్డుకోవడం జరిగింది. ఆ స్థలాన్ని తిరిగి మళ్ళీ విక్రయాలు చేసి అమ్ముతున్నారు. 647 సర్వే నెంబర్లు గల భూమిని గత 20 సంవత్సరాల క్రితం ఎంత భూమి ఉండే ప్రస్తుతం ఎంత భూమి ఉన్నది,అలాగే 647 సర్వే నెంబర్లో కొంతమంది అక్రమ కబ్జాదారులు ధరణి పోర్టల్ లో వారి పేరు చూపెడుతుంది కానీ వారి తండ్రి పేరు గాని,జెండర్ పేరు గాని, ఈ కేవైసీ అప్డేట్ లేదని చూపెట్టడం గమనార్హం. దీని గురించి జమ్మికుంట తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసి ఎంక్వయిరీ చేసి అక్రమ భూకబ్జా చేసిన కబ్జాదారుల పైన శాఖ పరమైనటువంటి కఠిన చర్యలు తీసుకుంటామని మండల రెవెన్యూ అధికారి తెలపడం జరిగిందని అన్నారు.